మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఉచిత శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఏడీవీ ఫౌండేషన్‌ నిర్వాహకులు దివ్య

బండ్లగూడ: మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధిస్తారని ఇండస్‌ గ్రూప్‌ డైరెక్టర్‌ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏడీవీ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో బుధవారం జీఎస్‌ఎస్‌యూఆర్‌ఎంలో ఏర్పాటు చేసిన బ్యూటీషియన్‌ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2008 నుంచి ఇండస్‌ ఫౌండేషన్‌ ద్వారా సీఎస్‌ఆర్‌ కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇండస్‌ కంపెనీలో ఏడీవీ ఫౌండేషన్‌ ద్వారా సీఎస్‌ఆర్‌ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ టైలరింగ్‌, బ్యూటీషియన్‌ శిబిరం 3నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. బ్యాచ్‌కు 30 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్‌ పి.రాంబాబు, సీఎస్‌ఆర్‌ ఇన్‌చార్జి సుధా, ట్రైనర్‌ శ్రీదేవి, అపరంజిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం



వైద్య పరీక్షలు చేయించుకున్న వారితో జిమ్స్‌ హోమియోపతిక్‌ మెడికల్‌ కాలేజీ వైద్యులు

రాజేంద్రనగర్‌: ముచ్చింతల్‌లోని జిమ్స్‌ హోమియోపతిక్‌ మెడికల్‌ కాలేజీ అండ్‌ ఆసుపత్రి ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం ఆధ్వర్యంలో బుద్వేల్‌ చింతలబస్తీలో బుధవారం ప్రపంచ మధుమేహం వ్యాధి వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిమ్స్‌ డాక్టర్‌ టి.సురేఖ మాట్లాడుతూ... ప్రీ-డయాబెటిక్‌, డయాబెటిక్‌ వ్యక్తులకు ఉచితంగా స్క్రీనింగ్‌ మందులను అందిస్తున్నామని అన్నారు. రోగి ప్రీ-డయాబెటిక్‌ దశలో ఉంటే దానిని ఎలా నివారించుకోవాలో డైట్‌చార్ట్‌ను ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా జిమ్స్‌ డాక్టర్స్‌ బృందం ర్యాలీ, నాటిక, సమావేశం ద్వారా మధుమేహం పట్ల అవగాహన కల్పించారు. అనంతరం సుమారు 120 మందికి షుగర్‌ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ విష్ణు, జిమ్స్‌ పీజీ డాక్టర్లు, ఇంటర్న్‌లు, వైద్య బృందం, ఎం.పెంటయ్య గౌడ్‌, సాయికృష్ణ, కాలనీ ప్రెసిడెంట్‌ బి.శ్రీనివాస్‌, ఎం.తనీష్‌ గౌడ్‌, సాగర్‌, ఇతర గణేష్‌ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేవాలయాల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలని నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్షం నేతలు

శంషాబాద్‌: పట్టణంలోని ఎయిర్‌పోర్టు కాలనీ హనుమాన్‌ దేవాయలంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్‌ చేయాలని వీహెచ్‌పీ, బజరంగ్‌ దళ్‌తో పాటు అఖిలపక్షం నేతలు డిమాండ్‌ చేశారు. ఘటనకు నిరసగా బుధవారం పట్టణంలో శంషాబాద్‌ బంద్‌కు పిలుపునిచ్చారు. హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాలన్నారు. ప్రభుత్వం సరిగా స్పందించకపోతే ఇలాంటి ఘటనలు కొనసాగుతాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు.

పన్నుల వసూలుపై ఉన్న దృష్టి సమస్యలపై లేదు

మధుబన్‌కాలనీ ప్రధాన రహదారిపై ఏఐటీయూసీ నిరసన



మైలార్‌దేవ్‌పల్లి: జీహెచ్‌ఎంసీ అధికారులు ఇంటి పన్నుల వసూలుపై పెడుతున్న దృష్టి సమస్యలపై పెట్టడం లేదని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. మధుబన్‌కాలనీ ప్రధాన రహదారిపై 6నెలలుగా గుంతలు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. వాహనదారుల ఇబ్బందులు చూడలేక నిరసనకు దిగామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌ చేశారు. అదే విధంగా రవి ఫుడ్‌ కంపెనీ నుంచి మధుబన్‌కు వెళ్లే మూల మలుపు వద్ద వీధి దీపాలు వెలగడం లేదరన్నారు. దానికి తోడు డ్రైనేజీ మురుగు నిత్య పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఖాజా, నిరంజన్‌, మల్లారెడ్డి, నరేష్‌, హర్ష, కృష్ణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

సర్వే ఆధారంగానే సంక్షేమం

- రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌
- సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలని వినతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గడ్‌



సమావేశానికి హాజరైన ప్రజలు

మణికొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వే చేపడుతోందని అందులో వచ్చే నివేదికల ఆధారంగా రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి అవసరమైన సంక్షేమం అందుతుందని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్‌ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో కుటుంభ సర్వే ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేతో ప్రతి కుటుంబం ఆర్థిక, సామాజిక, సంక్షేమ వివరాలు తెలుస్తాయని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కుటుంబ సర్వే చేపట్టడం శుభ సూచకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు చేయాలనే కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలన్నారు. సర్వే ప్రతినిధులు అడిగిన సమాచారం ఇస్తే ఏదో అవుతుందనే అపోహలు అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరూ అడిగిన సమాచారం పూర్తిగా ఇవ్వాలన్నారు. అపుడే సంపూర్ణ సమాచారం ప్రభుత్వానికి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌, కమిషనర్‌ టి. కృష్ణమోహన్‌రెడ్డి, వైస్‌ చైర్మెన్‌ విజయ్‌బాబు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని, ఎమ్మెల్యే ఇంటి నుంచి ప్రారంభిస్తున్న, ఉపకమిషనర్‌ రవికుమార్‌

ఎమ్మెల్యే ఇంటి నుంచి సర్వే షురూ..

మైలార్‌దేవ్‌పల్లి: సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ ఇంటి నుంచి ప్రారంభించారు. బుధవారం రాజేంద్రనగర్‌ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌ రవికుమార్‌ ఎన్యూమరేటర్స్‌తో కలిసి కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సర్వేపై కమిషనర్‌ రవికుమార్‌ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు సూచించారు. ఇంటికి వచ్చే అధికారుల పట్ల గౌరవంగా వారు అడిగిన ప్రశ్నలకి జవాబు ఇవ్వాలన్నారు. కమిషనర్‌ రవికుమార్‌ మాట్లాడుతూ.. ప్రతి రోజు కాలనీలలోకి జీహెచ్‌ఎంసీ సిబ్బంది తమ ఇంటికి వచ్చి కుటుంబ వివరాలు అడిగిన వారికి లిఖితపూర్వకంగా రాయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్‌ నవనీత, సూపర్‌వైజర్‌ బాలనర్సింహ, టీఐ మహేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్‌ పరిధిలో 4,620 ఇళ్లకు స్టిక్కర్లను వేశాం: డీసీ

రాజేంద్రనగర్‌: రాజేంద్రనగర్‌ సర్కిల్‌ పరిధిలో బుధవారం కుల గణన కార్యక్రమాన్ని ప్రారంభించామని రాజేంద్రనగర్‌ సర్కిల్‌ డీసీ రవికుమార్‌ తెలిపారు. ఐదు డివిజన్లలో ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను వేసి ఆధారాలను సేకరించారు. సర్కిల్‌ పరిధిలోని ఐదు డివిజన్లలో మొత్తం 4,620 ఇళ్లకు స్టిక్కర్లను వేసినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు 40మంది ఎన్యూమరేటర్లు గైర్హాజరైనట్లు తెలిపారు.

సర్వేను విజయవంతం చేయాలి

మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ సుష్మ

శంషాబాద్‌: కులగణన సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ సుష్మ అన్నారు. పట్టణంలో బుధవారం మున్సిపల్‌ కమిషనర్‌ బి. సుమన్‌రావు, కౌన్సిలర్‌ సంజయ్‌యాదవ్‌లతో ఆమె కులగణన సర్వేను ప్రారంభించారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్లు అంటించారు. కులగణన సర్వే పూర్తయితే బలహీన వర్గాల అభ్యున్నతి మంచి బాటలు పడతాయన్నారు. కులగణనలో ఉన్న అన్ని అంశాలకు సరైన వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌ మేనేజర్‌ శ్రావణి, శ్రీధర్‌ యాదవ్‌ పాల్గొన్నారు.



అత్తాపూర్‌, హైదర్‌గూడలో సర్వే చేసిన ఉపాధ్యాయులు

అత్తాపూర్‌: ఇంటింటి సర్వేలో భాగంగా అత్తాపూర్‌, హైదర్‌గూడ ప్రాంతాల్లో ఉపాధ్యాయులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా వారికి కేటాయించిన ఇళ్లకు సంబంధించిన పోస్టర్‌ను అతికించారు. కుటుంబ సభ్యుల వివరాలు తెలిపేందుకు కొన్ని కుటుంబాలు ఇంట్రెస్ట్‌ చూపడం లేదని రోజుకు పది కుటుంబాల వివరాలు సేకరించడం కూడా ఇబ్బందికరంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సర్వేలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌, శ్రీనివాస్‌, సౌమ్య, లావణ్య, బషీర్‌, దమయంతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్‌లో సర్వే చేపడుతున్న ఉపాధ్యాయులు

సర్వేకు ప్రజలు సహకరించాలి: మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేకు ప్రజలు పూర్తిగా సహకరించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ మేయర్‌ లతా ప్రేమ్‌గౌడ్‌ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా డోర్‌ స్టికరింగ్‌ ప్రక్రియను బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ కమిషనర్‌ బి.శరత్‌చంద్రతో కలిసి ప్రారంభించారు. కిస్మత్‌పూర్‌, దర్గాఖలీజ్‌ఖాన్‌, హిమాయత్‌సాగర్‌ తదితర ప్రాంతాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌ ఎం.రాము, కోఆప్షన్‌ సభ్యులు మలాకీరత్నం, ఏఈఈ రాజ్‌కుమార్‌, సీనియర్‌ అసిస్టెంట్‌ బి.శ్రీనివాస్‌, వార్డు ఆఫీసర్‌ బి.శ్రీశైలం, మున్సిపల్‌ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కిస్మత్‌పూర్‌లో డోర్‌ స్టికరింగ్‌ను పరిశీలిస్తున్న మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌ తదితరులు

విద్యుత్‌ మరమ్మతుల పరిశీలన



విద్యుత్‌ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న బొక్క ప్రభాకర్‌రెడ్డి

రాజేంద్రనగర్‌: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా తగు చర్యలు చేపడుతున్నామని రాజేంద్రనగర్‌ కాంగ్రెస్‌ బొక్క ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. ఉప్పర్‌పల్లి పీఎల్‌ఆర్‌ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్‌ సమస్యలను తెలుసుకున్న ఆయన విద్యుత్‌ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బుధవారం మరమ్మతులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డివిజన్‌ పరిధిలో మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం పాటు పడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్‌ నాయకులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్నామని అన్నారు.

రాజేంద్రనగర్‌ డివిజన్‌ కౌన్సిల్‌ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

రాజేంద్రనగర్‌: రాజేంద్రనగర్‌ డివిజన్‌ పరిధిలో బుధవారం మండల కార్యదర్శి టి.ఆనంద్‌ ఆధ్వర్యంలో బుద్వేల్‌ ఎక్స్‌చేంజ్‌ చౌరస్తాలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా మున్సిపల్‌ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రాజేంద్రనగర్‌ డివిజన్‌ కౌన్సిల్‌ను 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్‌ డివిజన్‌ అధ్యక్షుడిగా ఆర్‌.నరసింహ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడిగా డి.రమేశ్‌, వి.నిర్మల, కె.పాండు, ప్రధాన కార్యదర్శిగా జి.నవీన్‌కుమార్‌, సహాయ కార్యదర్శులుగా జి.శాంతమ్మ, జంగయ్య, తాయప్ప, కోశాధికారిగా కె.జంగయ్య, కౌన్సిల్‌ సభ్యులుగా నాగమ్మ, సురేఖ, అంజి, కె.యాదయ్య, ఎన్‌.రమాదేవి, జంగమ్మ, శ్రీను, ఒక నలగురు కో-ఆప్షన్‌ సభ్యులను పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకుడు మహ్మద్‌ ఖాజా, శానిటేషన్‌ ఫీల్డ్‌ అసిస్టెంట్స్‌ ఎల్లప్ప, జగదీష్‌, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే జీవితం అంకితం

గోల్కొండ: మూడు దశాబ్దాలకు పైగా మజ్లిస్‌ పార్టీలో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నాని.. జీవితాంతం ప్రజలకు సేవ చేసేందుకే ప్రాధాన్యమిస్తానని కార్వాన్‌ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ పేర్కొన్నా రు. బుధవారం ఆయన జన్మదినం సందర్భంగా మజ్లిస్‌ నాయకులు హారూన్‌ఫరాన్‌, అబ్బాస్‌హుస్సేన్‌లు ఆయనను కలిసి పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉదారత చాటుకున్న ఉపాధ్యాయులు



విద్యార్థులకు కబడ్డీ కిట్‌లను అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాజేంద్రనగర్‌: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శివరాంపల్లి విద్యార్థులు సబా అన్సారీ, సాబెణ్ణ ఎంపికయ్యారు. ఈనెల 7వ తేదీన భువనగిరిలో జరిగే కబడ్డీ పోటీలకు హాజరు కావాల్సి ఉంది. విద్యార్థులు పోటీల్లో పాల్గొనడానికి కావాల్సిన కబడ్డీ బూట్లు, ట్రాక్‌ షూట్‌, నీ క్యాప్స్‌, స్పోర్ట్స్‌ కిట్‌లను కొనుక్కోవడానికి శివరాంపల్లి ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్‌, పీటీలు గాంగ్యానాయక్‌, జ్యోతి, దాతలు జె.కవిత, మహేశ్వరి, వసుంధర, నాగమణి, సులక్షణ పాల్గొన్నారు.

నాగ్‌పూర్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ సమన్వయకర్తగా జల్లపల్లి నరేందర్‌

శంషాబాద్‌: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగ్‌పూర్‌ (ఎస్సీ) నియోజకవర్గ సమన్వయకర్తగా పీసీసీ ఎస్సీసెల్‌ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్‌ను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌ రాజేష్‌ లిలోథియా నియాయక జాబితాను బుధవారం విడుదల చేశారు. నాగ్‌పూర్‌ నియోజకవర్గంలో శక్తివంచన లేకుండా కాంగ్రెస్‌ విజయానికి కృషి చేస్తానని నరేందర్‌ పేర్కొన్నారు.

పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

వైభవంగా ఆలయ పునర్‌ నిర్మాణ పూజలు



హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన పునర్‌ నిర్మాణ పూజల్లో పాల్గొన్న భక్తులు

అత్తాపూర్‌: వేద మంత్రోచ్ఛరణల మధ్య హైదర్‌గూడలోని పోచమ్మ దేవాలయ పునర్‌ నిర్మాణ భూమిపూజ బుధవారం జరిగింది. తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాటు చేశారు. దేవాలయంలో హోమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం పునర్‌ నిర్మాణం సందర్భంగా హైదర్‌గూడలో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోర్కెలు తీర్చే పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నామని ఆలయ నిర్మాణానికి భక్తులు సహకారం అందించాలని కోరారు. ఈ పూజల్లో సోమారం రాజ్‌కుమార్‌, సోమారం రవీందర్‌, వనం నర్సింహ, బాలసుబ్రహ్మణ్యం, కొలన్‌ సుభాష్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, శ్రీకాంత్‌, సోమవారం శ్రీనివాస్‌, ప్రణవ భక్త సమాజం సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న గ్రామ పెద్దలు, దేవాలయం వద్ద భక్తులు

వాటర్‌బోర్డు సమస్యలను పరిష్కరించండి

అబిడ్స్‌: గోషామహల్‌ నియోజకవర్గంలోని వాటర్‌ బోర్డు పరిధిలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని టీఆర్‌ఎస్‌ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌ గౌడ్‌ పేర్కొన్నారు. బుధవారం వాటర్‌బోర్డు జీఎం జాన్‌ షరీఫ్‌తో ఆయన సమావేశమై పలు సమస్యలు వివరించారు. దారుసలాం, భరత్‌నగర్‌ పటేల్‌నగర్‌, ఎస్‌బినగర్‌ తదితర ప్రాంతాల్లో వాటర్‌బోర్డు సమస్యలను పరిష్కరించాలని కిందిస్థాయి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పరిష్కరించడం లేదన్నారు. వెంటనే సంబంధిత మేనేజర్లు వాటర్‌బోర్డు సమస్యలను గోషామహల్‌ నియోజకవర్గంలో పరిష్కరించకుంటే వాటర్‌బోర్డు ఎండీకి ఫిర్యాదు చేస్తామని ఆనంద్‌కుమార్‌ గౌడ్‌ వెల్లడించారు. కైసర్‌, అహ్మద్‌, గౌస్‌, షేక్‌ జహంగీర్‌, యూసుఫ్‌, ఫర్దూస్‌, ఇక్బాల్‌ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్‌ కార్యాలయంలో ఓటరు జాబితా స్పెషల్‌ సమ్మరీ రివిజన్‌పై రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి ఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్‌ ముకుంద్‌ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9,10 తేదీల్లో పోలింగ్‌స్టేషన్‌ కేంద్రాల్లో జాబితాలతో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, జాబితాలను పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే సవరణకు, అడ్రస్‌ మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఏఎంసీ ప్రేమ్‌కుమార్‌, డిప్యూటీ తహసీల్దార్‌ అవినాష్‌రాయ్‌, మిద్దెల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE R.R. DISTRICT AT: L.B.NAGAR
GW O.P.No. 93 of 2024

Between:
Pathakoti Sujatha ...Petitioner
(In the Matter of Minors Property)
P. Karthik, aged about 14 years
And
All concerned ...Respondent

Please take notice that the Petitioner herein has filed the above Petition for appointment of the Petitioner as a guardian of minor i.e., P.Karthik and also sought permission to alienate the share of minor property in the schedule property mentioned below. the above Petition is pending consideration before this Hon'ble Court and case is posted on 29-11-2024. If anyone has any claim/objection in respect of claim made by the plaintiff, may appear before the Hon'ble Court at 10.30 AM by person or through an advocate failing which matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Premises bearing No.7-4-5/A, with PTIN 1060700987, Admeasuring 2,530.50 sq.yds in Sy.No.201, situated at Gaganpahad, Rajendranagar Mandal, GHMC, Rajendranagar circle, R.R.District Bounded by: North: Land belonging to Girdharilal and Manish, South: Land in Sy.No.200, East: Land in Sy. No.195, West: National Highway.
// By the order of Hon'ble Court //
Sd/- C. SHIREESHA
C. PAVAN KUMAR
Advocates
H.No.1-8-191, Rajendranagar, Hyderabad.
Cell No. 7893785857

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE R.R. DISTRICT AT: L.B.NAGAR
GW O.P.No. 92 of 2024

Between:
Pathakoti Venkatesh ...Petitioner
(In the Matter of Minors Property)
P.Harshit aged about 15 years
And
All concerned ...Respondent

Please take notice that the Petitioner herein. has filed the above Petition for appointment of the Petitioner as a guardian of minor i.e., P.Harshit and also sought permission to alienate the share of minor property in the schedule property mentioned below. the above Petition is pending consideration before this Hon'ble Court and case is posted on 29-11.2024. If any one has any claim/objection in respect of claim made by the plaintiff, may appear before the Hon'ble Court at 10.30 AM by person or through an advocate failing which matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Premises bearing No. 7-4-5/A, with PTIN 1060700987, Admeasuring 2,530.50 sq.yds in Sy.No.201, situated at Gaganpahad, Rajendranagar Mandal, GHMC, Rajendranagar circle, R.R District Bounded by: North: Land belonging to Girdharilal and Manish, South: Land in Sy.No.200, East: Land in Sy. No.195, West: National Highway.
// By the order of Hon'ble Court //
Sd/- C. SHIREESHA
C. PAVAN KUMAR
Advocates
H.No.1-8-191, Rajendranagar, Hyderabad.
Cell No. 7893785857